andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
మంగళవారం 15 ఏప్రిల్ 2025

సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.3 । కనిష్ఠం 26.7



హనుమాన్ మందిర నిర్మాణానికి భూమిపూజ

ఉట్నూర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుగూడ గ్రామంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన నూతన హనుమాన్ మందిరం నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి కావాల్సిన సహాయం అందించేలా చూస్తామన్నారు. ఇందులో హస్నాపూర్ మాజీ సర్పంచ్ జాదవ్ ఉపేందర్, హస్నాపూర్ మాజీ ఉప సర్పంచ్ నేదునూరి అశోక్, కాంగ్రెస్ పార్టీ మాజీ బ్లాక్ అధ్యక్షుడు బెల్లూరి మదన్‌రావు, నాయకులు షేక్‌జావిద్, బాపురావు, దేవరావు, ఇస్రు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

ఉట్నూర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఈ నెల 20 వరకు జరగనున్న అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు సోమవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చేతుల మీదుగా అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంబైలో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించడానికి యేటా వారం రోజుల పాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్‌జనార్ధన్, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

● ప్రజలకు అండగా అగ్నిమాపక సిబ్బంది

ఆదిలాబాద్ అర్బన్/ ఆదిలాబాద్ రూరల్: అగ్ని ప్రమాదాల నివారణతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తు అండగా ఉంటున్నామని ఫైర్ ఆఫీసర్ జైత్రాం అన్నారు. సోమవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తొలిరోజు పట్టణంలోని బస్టాండ్ ఎదుట అగ్నిమాపక సిబ్బంది నీటితో విన్యాసాలు చేశారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచురించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా జైత్రాం మాట్లాడుతూ అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. 1944లో విక్టోరియా డక్‌యార్డులో జరిగిన అగ్ని ప్రమాదంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. యేటా ఏప్రిల్14 నుంచి 20 వరకు వారం పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించి అగ్నిమాపక చేస్తున్న పనులను వివరించడం జరుగుతుందన్నారు.



భూమిపూజ చేసి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గుర్రాలతండా శివారులో బ్రహ్మయోగ ఆశ్రమ నిర్మాణ పనులు

సోనాల, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుర్రాల తండా గ్రామ శివారులోని రూ.225 కోట్ల వ్యయంతో బ్రహ్మ యోగ ఆశ్రమ నిర్మాణానికి ట్రస్టు నిర్వాహకులు సోమవారం భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ వేర్వేరుగా ముఖ్య అతిథులుగా హాజరై భూమిపూజలో పాల్గొన్నారు. అనంతరం ట్రస్టు నిర్మాణానికి చౌహాన్ కుటుంబ సభ్యులు 10 ఎకరాల భూమి అందించి రూ.225 కోట్లతో నిర్మాణం చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు. ఇందులో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, శ్రీధర్‌రెడ్డి, సదానందం, వేదపండితుడు రోహిత్, ట్రస్టు నిర్వాహకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మందపల్లిలో దేశీదారు పట్టివేత

● నలుగురి అరెస్టు : సీఐ

భీంపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): భీంపూర్ పోలీసులు పక్క ప్రణాళికతో దేశీదారు రవాణాను అడ్డుకుని నలుగురిని వల పన్ని పట్టుకున్నారు. ఈ మేరకు భీంపూర్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం సీఐ సాయినాథ్ వివరాలు వెల్లడించారు. అర్లి(టి) పంచాయతీ అనుబంధ గ్రామం మందపల్లికి చెందిన ఆత్రం లక్ష్మణ్, ఆశిష్, జైస్వాల్, కుంబే కార్ ప్రభాకర్, ఆత్రం కృష్ణలు మహారాష్ట్ర మండవి నుంచి దేశిదారు అక్రమ రవాణా చేస్తూ అమ్ముతుండగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి మొత్తం రూ.7056 విలువ గల 196 దేశిదారు సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సీఐ మాట్లాడుతూ మండలంలో దేశీదారు, గంజాయి, పేకాట, మట్కా లాంటివి ఉంటే తన నెం.8712659916, భీంపూర్ ఎస్ఐ నెం. 8712659931లకు సమాచారం ఇవ్వాలని, వివరాలు రహస్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. కాగా, దేశాదారు పట్టుకున్న సీఐ, ఏఎస్ఐ ముంతాజ్ అహ్మద్, సిరాజ్, కానిస్టేబుళ్లు మధుకర్, రవీందర్, దినేష్, సంజయ్‌లను డీఎస్పీ జీవన్‌రెడ్డి అభినందించారు.



పట్టుకున్న దేశీదారు, అమ్మకందారులతో పోలీసులు

● మీ సేవలో దరఖాస్తు చేసుకుంటున్న దృశ్యం



- నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కొత్త పథకం
- సాంకేతిక సమస్యలతో ఇంకా అనేక మంది దూరం
- రెండు రోజుల పాటు వరుస సెలవులతో యువతలో ఆందోళన
- ఇప్పటికే ఒకసారి గడువు పెంచిన ప్రభుత్వం
- ముగిసిన దరఖాస్తుల గడువు
- జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 33,959 మంది దరఖాస్తు

రాజీవ్ యువ వికాసానికి.. దరఖాస్తుల వెల్లువ

ఆదిలాబాద్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. 60 నుంచి 100 శాతం సబ్సిడీని వర్తింప చేయడంతో కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చి పడ్డాయి. రాజీవ్ యువ వికాసం కింద వివిధ రకాల యూనిట్లకు బ్యాంకు లింకేజీతో రుణాలను అందించాలని ప్రభుత్వం భావిస్తుంది. ప్రధానంగా వ్యవసాయం, పశు పోషణ, సొంత వ్యాపారం, చిన్న తరహా పరిశ్రమలు ఇలా 75 రకాల యూనిట్లు నెలకొల్పేందుకు అవకాశం కల్పించారు. రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాన్ని అందించనున్నారు. దీంతో అనేక మంది అర్హులైన నిరుపేద యువకులు ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో గొర్రెలు, దళితబంధు లాంటి పథకాలను అమలు చేసిన అవి కొంత మందికే పరిమితం కావడంతో అనేక మంది అర్హులైన పేదలకు రుణాలు దక్కలేదు. రాజకీయ పలుకుబడి లేకపోవడం, బ్యాంకర్లు సమ్మతించక పోవడంతో అప్పటి ప్రభుత్వం నుంచి ఎలాంటి రుణాలు పొందలేక పోయారు. రాజకీయ అండదండలు కలిగిన వారు మాత్రమే వివిధ రకాలు యూనిట్లు తీసుకొని లాభపడ్డారు.

వేలల్లో దరఖాస్తులు..

రాష్ట్ర ప్రభుత్వం రూ.4లక్షల వరకు అందిస్తుండడంతో అనేక మంది ఎంతో ఆశతో దరఖాస్తులు చేసేందుకు పోటీ పడ్డారు. ఇప్పటికే జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం 18,009 దరఖాస్తులు రాగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 9574, మైనార్టీ వెల్ఫేర్ 5711, ఈబీసీ 610, క్రిస్టియన్లు దరఖాస్తులు 55 ఇప్పటి వరకు మొత్తం 33959 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు చెబు తున్నారు. దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావడంతో లబ్దిదారుల ఎంపిక ఎలా ఉంటుందోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

సర్టిఫికెట్ల కోసం పాట్లు

రాష్ట్ర ప్రభుత్వం మొదట మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులను స్వీకరించేందుకు గడువు విధించింది. తక్కువ వ్యవధి కావడంతో గడువు



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

పెంచాలని అన్ని వర్గాల నుంచి డిమాండ్లు వచ్చాయి. దీంతో ప్రభుత్వం లబ్ధిదారుల విజ్ఞప్తి మేరకు ఏప్రిల్ 14వ తేదీ వరకు చివరి గడువుగా నిర్ణయించింది. దరఖాస్తులకు వివిధ రకాల సర్టిఫికెట్‌లను జత చేయాలని సూచించింది. రేషన్ కార్డు, కుల, ఆదాయ ధ్రువ పత్రాలు, పాన్ కార్డు, పాస్ ఫొటో, ఫోన్ నెంబర్ ఉండాలని చెప్పింది. మరో పక్క రేషన్‌కార్డులో లబ్ధిదారుల పేరు ఉంటే ఆదాయం (ఇన్కమ్) సర్టిఫికెట్ పెట్టాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డు లేని వారు మాత్రమే ఆదాయ ధ్రువపత్రం జత చేయాలని తెలిపింది. కానీ చాలా మందికి కుల, ఆదాయ సర్టిఫికెట్‌లు గడువులోగా జారీ కాకపోవడం మరికొంత మందికి రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడంతో వాటి కోసం ఇబ్బందులు పడాల్సి వచ్చింది. తహసీల్దార్ కార్యాయాల చుట్టు రోజుల తరబడి తిరగాల్సి వచ్చింది. అంతేకాకుండా ఆయా కార్యాలయాలో అధికారులు, సిబ్బంది శాఖపరమైన పనులకు ప్రాధాన్యం ఇవ్వడంతో సర్టిఫికెట్‌ల జారీ జాప్యం జరిగిందంటున్నారు. దీంతో లబ్ధిదారులు రోజుల తరబడి కార్యాలయాల చుట్టు తిరగడం తీరా వాటిని తీసుకొని మీ సేవ కేంద్రాలకు వెళ్తే అక్కడ సర్వర్ సమస్యలు తలెత్తడం లబ్దిదారులకు తలనొప్పిగా మారింది.

తరచూ సర్వర్ డౌన్

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు తరచూ సర్వర్ డౌన్ సమస్యలు తలెత్తాయి. దీంతో మరెందరో మంది నిరుద్యోగులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశమే లేకుండా పోయిందంటున్నారు. అంతేకాకుండా ఏప్రిల్ 12వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు సర్వర్ రాక పోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు. దీంతో రోజుల తరబడి మీ సేవ కేంద్రాల చుట్టూ తిరిగినా.. దరఖాస్తు చేయలేక పోయామని పలువురు వాపోయారు. అలాగే ఆదివారం, అంబేద్కర్ జయంతి సందర్భంగా వరుసగా రెండు రోజులు సెలవులు రావడం తో దరఖాస్తులు అంతంత మాత్రంగానే వచ్చినట్లు తెలుస్తుంది. గడువు ముగిసి పోతుందని కొందరు లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరోసారి గడువు సమయాన్ని పెంచాలన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

నేతల వద్దకు పరుగులు

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారంతా నియోజకవర్గ స్థాయి నేతలతో పాటు స్థానిక నేతల వద్దకు పరుగులు తీస్తున్నారు. రాజకీయ పరపతి, పలుకుబడి ఉన్న వారికే ఈ పథకం వర్తించే అవకాశం ఉంటుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు ఉండే విధంగా జాగ్రత పడుతున్నారు. అంతేకాకుండా దరకాస్తుదారులతో మండల గ్రామ స్థాయి నేతల ఇళ్ల వద్ద సందడి సందడిగా కనిపిస్తుంది. కొంత మంది నేతలు అయితే ఈ పథకం మంజూరు కావాలంటే ఎంతో కొంత ముట్టచెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా అధికార పార్టీ నేతలనే దరఖాస్తుదారులు ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు. వారు సూచించిన వారికే లబ్ధిదారుల ఎంపిక జాబితాలో చోటు దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలిచిన వారికే రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థిక సహాయం అందేవిధంగా కృషి చేస్తామని కొంత మంది నేతలు నమ్మబలుకుతున్నారు. ఇప్పటికే రాజీవ్ యువ వికాసం పథకాన్ని దక్కించుకునేందుకు బేరాసారాలు కూడా మొదలైనట్లు తెలుస్తుంది.

ప్రజాస్వామ్య వ్యవస్థను అందించిన మహనీయుడు

● ఎంపీ గోడం నగేష్ ● ఘనంగా డా.బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ● పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): దేశానికి అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని ఎంపీ గోడం నగేష్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా నిలువెత్తు అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, దళిత సంఘాల నేతలు, అధికారులతో కలిసి పులమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించి బౌద్ధ వందన సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత పంచతీర్థాల పేరిట అంబేద్కర్ ఆశయాలను సాగించేలా కార్యక్రమాలు చేపట్టారన్నారు. అంబేద్కర్ అవమానించిన వారే నేడు మొసలి కన్నీరు కారుస్తు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ కమ్యూనిటీ సునీత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, నాయకులు సుభాష్, లాలామున్న, వేదావ్యాస్, దళిత సంఘాల నాయకులు రత్నజాడే ప్రజ్ఞాకుమార్, ఆరెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

అలాగే, బలహీన వర్గాలకు న్యాయం చేసేలా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ కార్పొరేషన్ ఆవరణలోని అంబేద్కర్ చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి నినాదాలు చేస్తు కేక కట్ చేశారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించి బౌద్ధ వందన సమర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఎస్సీ వెల్ఫేర్ కమ్యూనిటీ సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సోమవారం ఏజెన్సీలోని గ్రామ గ్రామాన నిర్వహించారు. అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఉట్నూర్ పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితేష్‌రాథోడ్, మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ, వరంగల్ ట్రాన్స్‌స్కో ఎస్ఈ ఉత్తంజాడే, బీజేపీ రాష్ట్ర నాయకురాలు జాదవ్ సుమన్‌బాయి, రిటైర్డ్ ఈఈ రాథోడ్‌భీమ్‌రావు, పీవీటీజీ ఏపీవో మేస్రం మనోహర్, తదితరులు పాల్గొన్నారు. కాగా, అంబేద్కర్ జయంతి మహోత్సవాల కమిటీ అధ్యక్షుడు నాతరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ వాదంతో రాజకీయాలు చేయవద్దని, అంబేద్కర్‌ను దేవుడిగా పూజించాలన్నారు.

అలాగే, ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ వసంతరావు, పరిపాలన అధికారి దామోదర్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, హస్నాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి ఐటీడీఏ ఏపీవో జనరల్ జాదవ్‌వసంత్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు జ్ఞానోబా గయేక్వాడ్, మనేరామ్ తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడ(జి) గ్రామ పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు హాజరై సెక్రటరీ రాదేశ్యామ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

కాగా, ఉట్నూర్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ సోమవారం నుంచి అమలులోకి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉట్నూర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. డీజే సిస్టం అమర్చిన వ్యాన్‌కు అంబేద్కర్ చిత్రపటంతో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటం పెట్టి ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని శాంతినగర్ ప్రాంతం నుంచి అంబేద్కర్‌చౌక్ వరకు కొమ్ము బాపురావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. లక్కారం పంచాయతీలోని నవోదయనగర్‌కు అంబేద్కర్ సంఘం నాయకులు అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నవోదయ నగర్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని దంతనపల్లి, షాంపూర్, ఏందా, ఉమ్రి, నర్సాపూర్(బి), సాలెవాడ కెలలో ఉన్న అంబేదర్ విగ్రహాల వద్ద గ్రామస్థులు జయంతి ఉత్సవాలు నిర్వహించుకున్నారు.

బోథ్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా ఈరోజు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆ మహానుభావుని పుణ్యంతో మనమంతా మన హక్కులను పొందుతున్నామని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి పంచశీలను అంబేద్కర్ సంఘం సభ్యులతో కలసి సంబోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం అంబేద్కర్ సంఘ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం బోథ్‌లోని సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కంది ప్రవీణ్‌తో పాటు ఎలుక రాజు, డాక్టర్ రవీందర్ ప్రసాద్, మాజీ జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నేరడిగొండ: అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడారు. ఆ తర్వాత కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ మాట్లాడారు. అలాగే, మండలంలోని బుగ్గరాం, తేజపూర్, వాంకిడి, కుప్టి, కుమారి, వడూర్ తదితర గ్రామాలలో సైతం అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

సోనాల: రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ముందుచూపుతో చేసిన రాజ్యాంగం వల్ల అభివృద్ధితో ముందుకెళ్తున్నామన్నారు. అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడారని రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేశారని ప్రశంసించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నేతలు ఉద్యోగులు యువకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఆదిలాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, నాయకులు



..అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్ రాజర్షి షా





ఉట్నూర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు, పీవో ఖుష్బుగుప్తా



..నేరడిగొండలో ఎమ్మెల్యే అనిల్

దేశంలో నియంతృత్వ పాలన సాగుతోంది

● కాంగ్రెస్ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : దేశంలో నియంతృత్వ పాలన సాగుతోందని, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ అన్నారు. మహాత్మాగాంధీ కాంగ్రెస్ అధ్యక్ష పదవీ చేపట్టి వందేళ్లు, రాజ్యాంగం రచించి 75 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా కాంగ్రెస్ జైబాపు, జైభీం, జై సంవిధాన్ పేరిట ర్యాలీలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగానే సోమవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజాసేవ భవన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌక్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీలో దారి పొడవున అంబేద్కర్, గాంధీ చిత్రపటాలతోపాటు రాజ్యాంగ పిటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ... దేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందించి అన్ని వర్గాలకు సమన్యాయం చేశారన్నారు. కానీ నేడు కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఆ రాజ్యాంగాన్ని మర్చే కుట్రలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేస్తుందన్నారు. కేంద్రం చేస్తున్న కుట్రలను ప్రజలకు తెలియజేయడంలో భాగంగా జై బాపు, జైభీం, జై సంవిధాన్ పేరిట ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. దేశానికి రాజ్యాంగం ఆత్మలాంటిందని, దాన్ని విచ్ఛిన్నం చేసేలా జరిగే కుట్రలను ప్రజలు ఐక్యంగా ఉంటూ తిప్పికొట్టాలని, కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

● వక్ఫ్ చట్టం వాపసు తీసుకోవాల్సిందే..

ఇచ్చోడ: వక్ఫ్ బోర్డు చట్టం కేంద్ర ప్రభుత్వం వెంటనే వాపసు తీసుకోవాలని ఎమ్మెల్సీ అమీర్ అలీ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని ఆయన అన్నారు. అంతేకాకుండా మైనార్టీలు ఐక్యంగా బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. దేశం కోసం అన్ని మతాల నాయకులు స్వతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేశారని, దేశం బీజేపీ సోత్తు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్, ముజాయిద్, ముస్సి కరీం, సాజీద్, నసీర్, ఫారుఖ్, తదితరులు పాల్గొన్నారు.



చాందా(టీ) దర్గాలో చాదర్ కప్పుతున్న ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్



ఇచ్చోడలోని అంబేద్కర్ కూడలిలో మాట్లాడుతూ..

బీఆర్ఎస్ నాయకుడిపై కేసు నమోదు

ఉట్నూర్, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సోషల్ మీడియాలో మార్ఫింగ్ వీడియో వైరల్ చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో భరత్ చౌహాన్ పై కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గండికోట మొగిలి తెలిపారు. భరత్ శాంతియును ఖండిస్తున్నామని యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు అరకిల్ల పరమేశ్వర్‌రావ్ అన్నారు. సీఎంని అవమాన పరుస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం సరికాదని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాటు అధికారంలో ఉండి ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం పై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్నవారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మహేందర్, కలిమ్‌పాషా, రవి, సయ్యద్ నిసార్‌లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ఉట్నూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి):ఉట్నూర్ మండలంలోని పులిమడుగు గ్రామం వద్ద ఆటో ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఆటో డ్రైవర్ గోతిగణేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇంద్రవెల్లి మండలం అదునాయక్‌తండాకు చెందిన గణేష్ ఉట్నూర్ వైపు నుంచి ఇంద్రవెల్లి మండలానకి కూరగాయలు తీసుకొని వెళ్తుండగా ఆటోను వెనుక నుంచి ట్రాక్టర్ బలంగా ఢీకొనడంతో ఆటో నుజ్జు నుజ్జు అయింది. ఆటో డ్రైవర్ గణేష్‌ తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉండడంతో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. ఉట్నూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యప్ప ఆలయంలో కంది పూజలు

ఆదిలాబాద్అర్బన్, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి):పట్టణంలోని బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కంది‌శ్రీనివాస్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయంలో విషుపూజ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కంది‌శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధానార్చకులు సంతోష్‌శర్మ గురుస్వామి మలయాళ సాంప్రదాయ పద్ధతిలో విషు పూజ నిర్వహించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎంపీడీఓ

ఉట్నూర్, ఏప్రిల్14 (ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్‌లో ఎంపీడీఓ రాంప్రసాద్ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజల కోసం సామాజిక సేవలో భాగంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్‌రెడ్డి, ఏపీఓ రజనికాంత్, పంచాయతీ కార్యదర్శి రాథోడ్‌ప్రతాప్‌సింగ్, మాజీ సర్పంచ్‌లు గుండాల మల్లికశంకర్, జాదవ్‌జగదీశ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

సోనాల, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుల శ్రీనివాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే సోనాల ప్రీమియర్ లీగ్ పోటీలను ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి బ్యాట్ బాల్ చేతపట్టి తనక్రీడా స్ఫూర్తిని చాటారు. అలాగే క్రీడాకారులను పరిచయం చేసుకొని జెర్సీలను అందజేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజం అని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఈర్ల అభిలాష్, సుధీర్,హరీష్,అఖిల్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రకులాలను అధికారం దింపడమే అంబేద్కర్‌కు నివాళి

● బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కన్వీనర్, డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణకు గడ్డ మీద బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధి కారం సాధించి రెడ్డి, వెలమలను అధికారం నుంచి దింపడమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘననివాళి అని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కన్వీనర్, డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో విశారదన్ మహరాజ్ లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర ప్రారంభ సభలో మాట్లాడారు.. తెలంగాణ వచ్చిన.. ఇక్కడ అణగారిన వర్గాలు అంతా విఫలం కావడం తెలంగాణ వచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ ఎస్‌టీకు ప్రత్యేక ప్రభుత్వ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పెషల్ స్టేటస్ ఫర్ తెలంగాణ ఈ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ లక్ష్యమని అన్నారు. తెలంగా ణలో రాజ్యాన్ని సాధించడం అందుకోసం ప్రతికూల సంఘాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీల వేడుకలు అన్నిటిని కలు పుకొని మహాశక్తిగా అవతరిస్తామని రాజ్యాంగ హక్కు లన్నీ సాధిస్తామని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సం ఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీని బలోపేతం చేద్దామని తాను బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీలో క్రియాశీలక పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు. లక్ష కిలోమీటర్ల మా భూమి రథ యాత్ర తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలు 670 పైగా మండలాలు 12 వేల గ్రామాల్లో మూడు సంవత్సరాల మూడు నెలలపాటు మా సాగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ అనగారిన వర్గాల రాజ్యం రావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రామయ్య యాదవ్, కుమారస్వామి, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు గణేష్, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ విశారదన్ మహరాజ్

అంబేద్కర్ సిద్ధాంతాలు పాటించాలి

● యువజన నార్నూర్ మండల ఉపాధ్యక్షుడు షేక్ మొహ్మద్

నార్నూర్ : సమ సమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ షేక్ మొహ్మద్ యువజన నార్నూర్ మండల ఉపాధ్యక్షుడు కొనియాడారు. మండల కేంద్రంలోని రాజ్యాం గ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ సామాజిక సమానత్వ సందేశాన్ని బోధించు సమీకరించి పోరాడు అనే సిద్ధాంతాలను పాటించిన వారే అసలైన అంబేద్కర్ వాదులని పేర్కొన్నారు. దేశంలో అందరికీ సమాన హక్కులు ఉండాలని సమా జమంత ఒక్కటే అని మన నాయకుడిని మనమే ఎంచుకోవాలని ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ఈరోజు దేశాన్ని శాసిస్తుం దన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ అర్బన్ :బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. సోమవారం అంబే ద్కర్ జయంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్‌చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. సంఘ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు డీవై ఎస్‌ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజులు ముఖ్య అతిథులుగా హాజరై సమాఖ్య అధ్య క్షుడు దేవిదాస్‌పాండేతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణే బాబాసాహెబ్ అంబేద్కర్‌కు మనమిచ్చే ఘనమైన గౌరవం అని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. మాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. అంబేద్కర్‌చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జైనథ్:జైనథ్ ఉమ్మడి మండలంలోని బోరజ్, గిమ్మా, మాండగడ, పెండల్‌వాడ, గూడ, లక్ష్మీపూర్ తదితర గ్రామాలతో పాటు మండల కేంద్రమైన జైనథ్‌లో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీపూర్ మహార్‌సంఘం అధ్యక్షులు భగత్‌భీంరావ్, కార్యదర్శి భగత్‌అశోక్,మాలీసంఘం పాల్గొన్నారు.

సిరికొండ :భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న అవార్డు గ్రహీత డా.బీ.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సిరికొండ మాజీ సర్పంచ్ ఒరగంటి పెంటన్న పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సై శివరాం, మాజీ జడ్పీటీసీ కుమ్ర రఘురాం, బీజేపీ మండల అధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్, గోర్బండ్ బాలాజీ పాల్గొన్నారు.

తాంసి :అంబేద్కర్ చిత్రపటంతో మేల వాయిద్యాల మధ్య జై భీమ్... జై జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పొన్నారి, బండల నాగపూర్, జామిడి, గో ట్కూరి, కప్పర్ల గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఇంద్రవెల్లి : దేశానికి రాజ్యాంగాన్ని అందజేసిన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజల గుండెల్లో చిరకా లం ఉంటారని మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్‌లు అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపీడీవో జీవన్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఈవో సంజీవ్ రావు, బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆరేళ్లి రాజలింగం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భీంపూర్ : మండలంలోని పిప్పల్ కోటిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల దళిత నాయకుడు దాసరి రమేష్, నాయకులు కేమ గంగయ్య,షేక్ అఫ్రోజ్, జలిగిరి మల్లేష్, షేక్ నసీరుద్దీన్, స్వామి, రమాకాంత్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్ : మండల కేంద్రంతో పాటు సీతాగొంది కమలపూర్, కొల్హారీ, లింగాపూర్, తోషం, మన్నూర్‌ముత్నూర్ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆడే శీల, దళిత సంఘాల నాయకులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తలమడుగు : అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు. అదేవిధంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం సుంకిడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాల సంక్షేమ సంఘం సభ్యులు బాజ భజంత్రీలతో జయంతి వేడుకలు నిర్వహించారు.

ఇచ్చోడ : ఇచ్చోడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శిరీష్‌రెడ్డి, డీఎస్పీ రాష్ట్ర నాయకుడు అన్నెల లక్ష్మణ్, మండల నాయకులు, అంబేద్కర్, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్ : భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏజెన్సీ గిరిజన ప్రాంతం నార్నూర్, గాదిగూడ మండల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. నార్నూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పంచశీల జెండా ఆవిష్కరించిన స్థానిక మాజీ సర్పంచ్ బి.గజానంద్ నాయక్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మండలం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. గాదిగూడ కొట్నక్ సక్కు, తాడిహత్నూర్ మాజీ సర్పంచ్ మధుకర్ రాథోడ్, మెడిగూడా గాదిగూడ మాజీ వైస్ ఎంపీపీ యోగేష్ మర్సన్నే, రుప్పార్‌లో నార్నూర్ ఎంపీపీ కనక మోతు బాయి గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జమున బాయి, కొరెల మహేందర్, సురేష్ ఆడె, చంద్రశేఖర్, కాంతారావు దుర్గే, కేశవ్ రావు దుర్గే, బ్రిజ్‌లాల్, శివ, సురేందర్, మంగావు విలాస్ వాగ్మరే, ఎస్సీ కాలనీ లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాం ఆడె, మహాగం జాదవ్ రెడ్డి నాయక్ పాల్గొన్నారు.

బేల: మండలకేంద్రంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్, భారతీయ బుద్ధ సభ, రామ బాయి మహిళా మండల్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై దివ్యభారతి హాజరై పంచశీల జెండాను ఆవిష్కరించారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడచినప్పుడే మనమందరం ఆయనకు ఇచ్చే అసలైన గౌరవం అన్నారు. చదువు ఒక్కటే మనుషుల జీవితాన్ని మార్చే ఆయుధమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆయన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జోగురామన్న


జైనథ్‌లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు


సిరికొండలో నివాళులర్పిస్తున్న నాయకులు

రోడ్డుప్రమాదంలో యువ ఫొటోగ్రాఫర్ మృతి


దెబ్బతిన్న కారు

భైంసా, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని పార్డీ (బీ) బైపాస్ రోడ్డు మార్గంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డుప్రమాదంలో నిర్మల్‌కు చెందిన యువఫొటోగ్రాఫర్ ఒకరు మృత్యువాత పడ్డారు. నిర్మల్ పట్టణంలోని బుధవార్‌పేట్ కాలనీకు చెందిన సుమన్ (30) అనే ఫొటోగ్రాఫర్ ఆదివారం సాయంత్రం వేళలో భైంసాలోని సమీపబంధువు ఇంట్లో జరిగే శుభకార్యక్రమంలో పాల్గొనేందుకు గాను వచ్చాడు. సోమవారం వేడుక ముగిసిన అనంతరం తమ కుటుంబ సభ్యుడు సృజన్‌తో కలిసి కారులో ఇక్కడి పార్డీ (బి) బైపాస్ రోడ్డు మార్గం మీదుగా నిర్మల్‌కు తిరుగు ప్రయాణమవుతూ ప్రమాదం బారినపడ్డాడు. బైపాస్ రోడ్డు మార్గంలోని మూలమలుపు వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో యువఫొటోగ్రాఫర్ సుమన్ ఘటనా స్థలిలోనే మృత్యువాత పడగా ఇదే కారులో ప్రయాణిస్తున్న సృజన్ అనే యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని స్థానికంగా ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్య సేవల కోసం గాను నిర్మల్‌లోని ఒక ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. భైంసాటౌన్ సీఐ గోపినాథ్ ఘటనాస్థలిలో ప్రమాద ఘటన వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఉరి వేసుకుని ఒకరి మృతి

భైంసా రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బిజ్జూర్ గ్రామంలో కళ్యాణ్ తానాజీ ఉరివేసుకొని మృతిచెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిజ్జూర్ గ్రామానికి చెందిన కళ్యాణ్ తానాజీ (30) గత కొద్ది రోజుల నుంచి కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేవాడు. ఎన్నో ఆసుపత్రులు తిరిగినా తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తన ఇంటి చేనులో వేపచెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందాడు. భార్యసరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై శంకర్ తెలిపారు. మృతుడికి ఒక పాప ఉంది.

నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

ఖానాపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పట్ల ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు ప్రదర్శించారు. సోమవారం ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నీటి కష్టాలు తీవ్రంగా ఉండడంతో నేరుగా వచ్చి తమ సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారం కోసం రెండు బోర్లను వేయించడం అభినందనీయమన్నారు. కాగా డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నీటి సమస్యపై ఆంధ్రజ్యోతి విజిట్‌లో భాగంగా కథనాన్ని ప్రచురించడంతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపు తానని గతంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్పందించిన విషయం విదితమే. కార్యక్రమంలో కాలనీ వాసులు చాంద్, కలీమ్, ప్రభాకర్, రాము, అజీమ్, విజయ, హనుమంతు, షైబుక్, రమ, షకీల్, దాదా బాయి, అమెర్, తదితరులున్నారు.


క్షీరాభిషేకం నిర్వహిస్తున్న డబుల్‌బెడ్‌రూమ్ కాలనీవాసులు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి


విగ్రహావిష్కరణ చేసి, పూలమాల వేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే


బాసర ట్రిపుల్ ఐటీలో నివాళులు అర్పిస్తున్న వీసీ

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌లోని సోఫీనగర్ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ట్యాంక్‌బండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. మంజులాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఐఆర్ఎస్ అధికారి ప్రకాష్ రాథోడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. కేంద్రం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్టం బిల్లును రద్దు చేసేలా చూడాలని సోమవారం ముస్లిం ఏక్తా సంఘం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించింది. వాల్మీకి నగర్‌లో కాంగ్రెస్ నాయకుడు ఎంబడి రాజేశ్వర్ నివాళులర్పించారు.

మామడ : మండలంలోని నల్దుర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు లింగంపల్లి రాజేం దర్, నాయకులు ఏ.హరీష్, గంగాధర్, పరమేశ్వర్, నందు, వెంకట రాములు, రాజు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : లక్ష్మణచాంద, ఆయా గ్రామాలో జై భీమ్, జై జై భీమ్ అంటూ నినదించారు. కార్యక్రమంలో ఎస్సై రహమాన్ మాలిక్, మార్కెట్ కమిటీ వైస్ చైరమన్ ఈటల శ్రీనివాస్, నాయకులు గాండ్ల చిన్నయ్య పాల్గొన్నారు.

తానూర్: కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాజీ సర్పంచ్‌లు తాడేవార్ విఠల్, పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుండ్లీక్, నాయకులు సూర్యకాంత్ పవార్, భీం పవార్, శివాజీపటేల్‌లు పాల్గొన్నారు.

బాసర : బాసరతో పాటు మండలంలో పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి రంగురంగు పూలతో అలంకరించారు. ఆర్జీయూకేటీలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరిపారు. వీసీ ఏ.గోవర్ధన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రచురించిన పలు పుస్తకాలను విశ్వవిద్యాలయంలో లైబ్రరీగా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అనంతరం పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ మురళీ దర్శన్,డీన్లు మహేష్,విట్టల్, కన్వీనర్ నాగరాజు,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ముథోల్ : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు మండంలోని తరోడా, చించాల, వెంకటాపూర్, ఎడ్‌బిడ్, రాంటెక్, చింతకుంట, విట్టోలి, ఆష్ట, తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

సోన్ : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు మార గంగారెడ్డి, హరీష్ రెడ్డి, నరేష్, అశోక్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ మద్దెల గంగాధర్ పాల్గొన్నారు.

కుభీర్ : మండల కేంద్రం కుభీర్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

సారంగాపూర్ : మండల కేంద్రంతో పాటు స్వర్ణ, జాం, బీరవెల్లి , చించోలి గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో సోమవారం అంబేద్కర్ జయంతి నిర్వహించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, మండల పార్టీ అధ్యక్షులు నర్సయ్య పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : దిలావర్‌పూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సై లోక సందీప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కం రాజారెడ్డి, యూసుఫ్, పి. అనిల్, ధని రవి, రమణ, కోడె నవీన్, పి. పవన్, నంద చిన్న ముత్యం, బీజేపీ నాయకులు సామ రాజేశ్వర్ రెడ్డి, పి. శైలేశ్వర్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ) :నర్సాపూర్(జీ) మండల కేంద్రంతో పాటు చాక్‌పల్లి, నందన్, గొల్లమాడ, కుస్లీ, రాంపూర్, టెంబుర్ని, అర్లీ(కే) గ్రామాల్లో దళిత, తిమ్మాపూర్, బామ్ని(బి), యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు.

కడెం : మండల కేంద్రంలోని లక్ష్మీపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ ఆవిష్క రించారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ పడిగెల భూమన్న, మల్లేష్ యాదవ్, సత్తన్న, అంబేద్కర్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ : ఖానాపూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లో ఎన్టీఆర్ చౌక్ నుంచి పాత బస్టాండ్‌లో గల అంబేద్కర్ చౌక్‌వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. భారీర్యాలీలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ర్యాలీలో ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గౌరై గంగాధర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ అంకం మహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజ గంగన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జన్నారపు శంకర్ పాల్గొన్నారు.

భైంసా రూరల్ : మండలంలోని కోతుల్‌గాం, బిజ్జూర్, వానల్‌పాడ్, కామోల్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండి ముందుకు వెళ్దామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ లేనిది రాజ్యాంగం లేదన్నారు.

లోకేశ్వరం : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. గ్రామంలో నాయకులు, పెద్దలు, యువకులు పెద్ద మొత్తంలో అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండాలను ఎగరవేశారు.

తానూర్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాజీ సర్పంచ్‌లు తాడేవార్ విఠల్, పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుండ్లీక్, నాయకులు సూర్యకాంత్‌పవార్ తదితరులున్నారు.

కుంటాల : మండల కేంద్రం కుంటాలతో పాటు అన్ని గ్రామాలలో సోమవారం డా. బీఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంటాలలో మాజీ ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని, ఆయన అడుగు జాడల్లో నడుచుకోవాలని పేర్కొన్నారు. కల్లూరు, అందకూర్, ఓలా గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ర్యాలీతో ఊరేగించారు.

రత్నాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో

తలమడుగు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండపైన ఉండే రత్నాపూర్ గ్రామంలో తాగునీటి సమస్యతో గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇటీవల ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురణ కావడంతో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీ ఈ. వినోద్ కుమార్, జరీ పంచాయతీ సెక్రెటరీ అశోక్ కుమార్‌లు గ్రామాన్ని ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు రెండు పూటల సరఫరా చేసేందుకు చర్యలు చేపడతామన్నారు.

ధాన్యం లారీల పట్టివేత

బోథ్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): బోథ్ మార్కెట్ కమిటీ పరిధిలో జోరుగా జీరో వ్యాపారం కొనసాగుతుంది. సెలవు రోజుల్లో కొంతమంది గ్రామీణ ప్రాంత వ్యాపారులు తాము కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలలో నింపి పంపిస్తున్నారు. అయితే ఆదివారం రాత్రి పూట జీరోలో ధాన్యం తరలిస్తున్న లారీలను స్థానికులు పట్టుకొని వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు మార్కెట్ సెస్ బిల్లులను చింపి పంపించి వేశారు.

ఎల్‌వోసీ అందజేత

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణం బంగల్‌పేట్‌కు చెందిన సుంకరి నరేష్‌కు సోమవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సీఎం సహాయనిధి 90 వేల ఎల్‌వోసీని అందజేశారు. ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు మాజీ మంత్రి పరామర్శ

లక్ష్మణచాంద, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పీచర గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎర్ర సరితా రఘునందన్ రెడ్డిని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఆమె అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ఆయన వారి నివాసానికి వెళ్లి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, నాయకులు పాకాల రామచందర్, పతాని భూమేష్ ఉన్నారు.

మహాపడిపూజలో పాల్గొన్న మాజీ మంత్రి

నిర్మల్‌కల్చరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణం గాంధీచౌక్‌లో అయ్యప్ప సేవా సమితి సోమవారం నిర్వ హించిన విషు మహాపడిపూజ కార్యక్రమానికి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హాజరయ్యారు. పూజలు నిర్వహించారు. నిర్మల్ పట్టణంలోని గాంధీచౌక్‌లో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం మహా పడిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు

లోకేశ్వరం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మన్మథ్ ఎక్స్‌రోడ్ వద్ద లోకేశ్వరం ఎస్సై జి.అశోక్, సిబ్బంది సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్వరం ఎస్సై జి.అశోక్ మాట్లాడుతూ... వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటిస్తూ, హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. వాహనాలకు సంబంధించిన నిజ ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీచైర్మన్

సారంగాపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని హన్మత్‌తండాలో వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీపీ పవార్ శవంతబాయి కుటుంబాన్ని మాజీ జెడ్పీ చైర్మన్ కోరిపెల్లి రాంకిషన్‌రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట నాయకులు శంకర్, గంగాధర్, లక్ష్మణ్, నారాయణ,గౌడ్‌లతో పాటి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



బోర్‌గామ్ గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పశువుల తొట్టె

నిరుపయోగంగా నీటి తొట్టెలు

● మురికి నీటిని తాగుతున్న పశువులు

భైంసా, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వాలు లక్షలు వెచ్చించి నిర్మించిన నీటి తొట్టెలు చిన్నపాటి మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా ఉన్నాయి. మండలంలోని అధిక శాతం గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్టెలకు సరైన మరమ్మతులు లేక అవి నిరుపయోగంగా ఉండడంతో పశువులు తమ దాహార్తిని తీర్చుకునేందుకు మురికి కాలువలలో నీటిని తాగి తమ దాహార్తిని తీర్చుకుంటున్నాయి. వేసవి కాలం కావడంతో గ్రామ శివారులో గల కుంటలు, వాగులు, చెరువులు ఎండిపోవడంతో పశువులకు ఎక్కడా తాగేందుకు నీరు దొరకడం లేదు. దీంతో గత్యంతరం లేక గ్రామాల్లో అంతర్గత రోడ్లపై నిలిచిన మురికి నీటిని తాగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి తొట్టెలకు మరమ్మత్తులు చేసి పశువుల దాహార్తిని తీర్చేలా చర్యలు చేపట్టాలని పశుపోషకులు కోరుతున్నారు.



హస్గుల్‌లో మురికి నీటిని తాగుతున్న పశువులు

శిలాఫలకానికే పరిమితమైన రత్నాపూర్ రోడ్డు నిర్మాణం

● ఆదివాసీ గిరిజనులకు తప్పని ఇబ్బందులు ● పట్టించుకోని అధికారులు

తలమడుగు, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నా అవి కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ఆదివాసులకు అందడం లేదని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని రత్నాపూర్ గ్రామానికి గత రెండేళ్ల క్రితం ప్రభుత్వం ఐటీడీ ద్వారా నాలుగు కోట్ల రూపాయల నిధులతో నిధులు మంజూరు చేయగా అప్పటి ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు శిలాఫలకానికి భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించారు. కానీ రోడ్డు నిర్మాణ పనులు శిలాఫలకానికే పరిమితమయ్యాయి. రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ఆదివాసి గిరిజనులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించిన ఎవరు పట్టించుకోవడం లేదని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్డు సక్రమంగా లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ముఖ్యంగా అత్యవసర సమయంలో ఆస్పత్రికి వెళ్లేందుకు అంబులెన్స్ సైతం గ్రామానికి రావడం లేదన్నారు. గతంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు అంతా కలిసి సమాధానం చేయించుకున్నామన్నారు. రత్నాపూర్ గ్రామానికి రోడ్డు నిర్మాణంతో పాటు వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయగా వంతెన నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని రోడ్డు నిర్మాణ పనులు మధ్యలోనే ఆగి పోయాయి. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు నిధులు విడుదల కాకపోవడంతో మధ్యలోనే పనులు నిలిపివేశారని సమాచారం. కాగా రత్నాపూర్ ఆదివాసి గ్రామస్థులు తాగునీటి సమస్యతో పాటు రోడ్డు సమస్య కోసం 50 ఏళ్ల నుంచి పోరాటాలు సాగిస్తున్నారు. ఎన్నికల సమయంలో అధికారులు హామీలు తప్ప వాటిని పూర్తి స్థాయిలో అమలుపరచడం లేదని ఆదివాసి గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఆదివాసి రత్నాపూర్ గ్రామానికి ఇప్పటి వరకు ఐటీడీఏ నుంచి ఎలాంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందడం లేదన్నారు. ఇకనైనా అధికారుల స్పందించి రత్నాపూర్ గ్రామస్థులు ఎదు ర్కొంటున్న రోడ్డు నిర్మాణంతో పాటు వారి సమస్యలను వెంటనే పరిష్క రించాలని గ్రా మస్థులు కోరుతున్నారు.



రత్నాపూర్ గ్రామం



రత్నాపూర్ గ్రామానికి రోడ్డు నిర్మాణం కోసం 2023లో ప్రారంభించిన శిలాఫలకం



అధ్వానంగా మారిన రత్నాపూర్ గ్రామ రోడ్డు



శ్రమదానంతో రోడ్డు బాగు చేసుకుంటున్న ఆదివాసీ రత్నాపూర్ గ్రామస్థులు (ఫైల్)

దొడ్డు బియ్యం సంగతేమిటి..!?

● ఎంఎల్ఎస్ పాయింట్లు, రేషన్ డీలర్ల వద్ద నిల్వలు ● ఇంకా నిర్ణయం తీసుకోని ప్రభుత్వం

భైంసా, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత కార్డుదారులకు ఏప్రిల్ ఒకటో తేది నుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నిర్ణయంపై రేషన్ కార్డులు స్వాగతిస్తున్నారు. ఇదే సమయంలో రేషన్ దుకాణాలతో పాటు ఎంఎల్ఎస్ కేంద్రాల్లో నిల్వగానున్న దొడ్డు బియ్యాన్ని ఏం చేయాలనే విషయంలో స్పష్టత కరువైంది. మార్చి నెలకు సంబంధించి జిల్లాలోని వివిధ రేషన్‌షాపులతో పాటు పలు మండల లెవల్ స్టాకిస్టు పాయింట్లలో దాదాపు 150 మెట్రిక్ టన్నుల వరకు దొడ్డు బియ్యం నిల్వలు మిగిలి ఉన్నట్లుగా తెలిసింది.



ఎంఎల్ఎస్ పాయింట్‌లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం బస్తాలు

● పోర్టబులిటీ సౌకర్యంతో..

రేషన్ బియ్యాన్ని రాష్ట్రంలో ఎక్కడైనా తీసుకోవడానికి వీలుగా అమలులోకి తీసుకొచ్చిన పోర్టబులిటీ నిర్ణయంతో డీలర్లు తమ కోటాకు మించి బియ్యాన్ని దుకాణాల్లో నిల్వ చేసుకుంటున్నారు. దీనికి తోడు ఎక్కడైనా పట్టుబడిన బియ్యం సైతం పలు దుకాణాల్లో అధికారులు నిల్వ ఉంచారు. వీటన్నింటినీ వాపసు తీసుకోకుండానే సన్న బియ్యం పంపిణీకి నిర్ణయించారు.

● జిల్లాలో 412 రేషన్ దుకాణాలు

జిల్లా పరిధిలోని 19 మండలాలు, మూడు మున్సిపల్ కేంద్రాలలో మొత్తం 412 రేషన్ దుకాణాలు, 2,08,606 తెల్ల రేషన్ కార్డులున్నాయి. వీటిలో యూనిట్లు 6,30,242 ఉండగా ప్రతీ నెల మొత్తం 3,99,574 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా అవుతోంది.ప్రతి నెలా ఒకటో తేది నుంచి 15 తేదీ వరకు లబ్ధిదారులకు బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా.. కోటా కేటాయింపు, తరలింపులో జాప్యం మూలంగా తేదీల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. స్టాక్ పాయింట్లలోనూ దొడ్డు బియ్యం నిల్వలు పేరుకుపోయాయి. ఉదాహరణకు భైంసా ఎంఎల్ఎస్ పాయింట్‌లోనే ప్రస్తుతం 100 క్వింటాళ్లకు పైగా దొడ్డు బియ్యం నిల్వ ఉన్నట్లుగా సమాచారం. రేషన్ దుకాణాల్లోనూ క్వింటాళ్ల కొద్దీ బియ్యం ఉన్నాయి. సన్న బియ్యం రావడంతో వీటిని ఎక్కడ ఉంచాలో తెలియక సతమతమవుతున్నారు.



భైంసా ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ షాపులకు తరలుతున్న సన్న బియ్యం బస్తాలు

● దిశా, నిర్దేశం కరువు

రేషన్‌షాపులు, ఎంఎల్ఎస్ పాయింట్లలోని దొడ్డు బియ్యం నిల్వలను ఏమి చేయాలనే విషయంలో దిశా,నిర్దేశం కరువైంది. సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి 12 రోజులు కాలం పూర్తయినప్పటికి దొడ్డు బియ్యం విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. సంబంధిత విషయంలో ప్రభుత్వ ఆదేశాల కోసం నిరీక్షిస్తున్నామని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారులు పేర్కొంటున్నారు.

● పక్కదారి పట్టేందుకు అవకాశం

ప్రభుత్వం దొడ్డు బియ్యం విషయంలో త్వరితగతిన నిర్ణయం తీసుకోకుంటే సమస్యలు ఏర్పడే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. దొడ్డు బియ్యం పక్కదారి పట్టడంతో పాటు సన్న బియ్యం బస్తాల్లో కల్తీ అయ్యే అవకాశాలు లేకపోలేదు. అంతేకాకుండా ఎక్కువ కాలం నిల్వ ఉంచితే పురుగులు పట్టే పరిస్థితి సైతం నెలకొని ఉంది.



మొరం, నల్ల మట్టిని తరలిస్తున్న దృశ్యం

మొరాన్ని తవ్వేస్తున్నారు !

● మామూలుగా తీసుకుంటున్న అధికారులు

తాంసి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యమో లేక అలసత్వమో తెలియదు గానీ నిత్యం లక్షల రూపాయల మొరం తవ్వుకుపోతున్నారు. దీంతో ప్రభుత్వానికి ప్రతీరోజు లక్షల రూపాయల గండి కొడుతూ కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యాపారం చేస్తున్నారన్న ఆరోపణలు తాంసి మండలంలో సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఈ మొరం దందాకు అధికారుల అండ ఉందేమో అన్న విమర్శలు కూడా లేక పోలేదు. నిత్యం లక్షలాది రూపాయల మొరంతో పాటు మట్టిని తవ్వుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. సాక్ష్యాత్తు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచే నిత్యం పదుల సంఖ్యలో టిప్పర్లు, ఐచర్లు, మొరంను తరలిస్తున్న కనీసం అడ్డుకునే వారే కరువయ్యారు. దీంతో కాంట్రాక్టర్లదే ఇష్టారాజ్యమయింది. ఇంటి నిర్మాణం కోసం ఇసుక ట్రాక్టర్ కనపడితే చర్యలు తీసుకునే పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులు ఈ మొరం తరలింపు విషయంలో ఎందుకు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తాంసి మండలంలోని వడ్డాడి గ్రామ సమీపంలో ఉన్న మత్తడి వాగు ప్రాజెక్టు నుంచి నిత్యం లక్షల రూపాయల విలువచేసే మొరం వివిధ ప్రాంతాలకు అక్రమ రవాణా అవుతుంది. ఈ విషయాన్ని అన్ని శాఖల అధికారులు చూస్తున్నారే తప్ప ఏ ఒక్కరు పట్టిం చుకోవడంలేదని పలువురు అంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఈ మొరం తరలింపు విషయంలో మామూలుగా తీసుకుంటున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పర్యవేక్షణ పూర్తిగా కరువైందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాను. ఈపాటికే రెవెన్యూ అధికారులకు ఈ విషయం తెలిసిన ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ పర్మిషన్ ఉంటే కేవలం మూడు నుంచి నాలుగు ఫీట్ల వరకు మాత్రమే తవ్వాల్సి ఉంటుంది. కానీ పది నుంచి 20 మీటర్ల లోతు తవ్వుతున్న ఎందుకు పట్టించు కోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతంలో జరుగుతుందనుకుంటే పర్వాలేదు. కానీ తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచే ఈ రవాణా జరుగుతుండ్రం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి తోడు నిత్యం పదుల సంఖ్యలో మొహరం తరలించే వాహనాల ద్వారా తమ ఇళ్లల్లోకి దుమ్ము దూళి వస్తుందని దీంతో వ్యాధులు కూడా వ్యాపిస్తున్నాయని తాంసి గ్రామానికి చెందిన పలువురు ప్రజలు వాపోతున్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక తహ సీల్దారును వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

బిందెడు నీటి కోసం మహిళల అష్ట కష్టాలు

● అధికారులు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్థుల ఆవేదన



బిందెడు నీటి కోసం ఇదీ పరిస్థితి

నార్నూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): గాదిగూ డ మండలంలోని పర్స్వాడ రుప్పాపూర్ గ్రామా నికి చెందిన గ్రామస్థులు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిందెడు నీటి కోసం రెండు కిలో మీటర్‌లు కాలినడక చేస్తూ మహిళలు అష్ట కష్టాలు పడతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకుని దాహార్తి తీర్చుకుంటున్నారు. తాగునీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు 3 నెలల నుంచి చెప్పిన పట్టించు కోవడంలేదని ప్రాంత వాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు సోమవారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. నీళ్ల కోసం పనులు మానుకొని రాత్రిబంవళ్ల పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొన్నదని వాపోయారు. విషయంపై తెలంగాణ ఆది వాసీ సంఘం మండల అధ్యక్షుడు కొట్నక్ సక్కు పలు గ్రామాల పర్యటించి గ్రామస్తుల సమస్య అడిగి తెలుసుకున్నారు. తీవ్ర నీటి కొరత ఉండడం సంబంధిత అధికారులు ఫోన్ ద్వారా ఇక్కడి పరిస్థితి విన్నవించినా కూడా నీటి పారుదల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిసున్నారు. ఇక వెనుక బడిన గాది గూడ మండల పరిస్థితి చాలా దయనీయ స్థితిలో ఉంది. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామాలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇక పెద్ద ఎతున మహా ధర్నా కార్యక్రమం చేస్తామని ఆయన హెచ్చరించారు. వారి వెంట గ్రామస్తులు ఉన్నారు.

మండుటెండల వేళ పశువులకు స్నానాలు



పిప్పల్‌కోటి శివారులో మండు టెండలో వేప చెట్టు నీడన పశువులు



గుంజలలో పగటి వేళ పశువులకు స్నానాలు చేయిస్తున్న రైతు మడావి కిషన్

భీంపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండుటెండ వేళన రైతులు తమ పశు మందల సంరక్షణ ఎలా అని అయోమయ పడిపోతున్నారు. ఈ నేపథ్యంలో భీంపూర్ మండలం గుంజల గ్రామానికి చెందిన మడావి కిషన్ అనే రైతు తమ ఎద్దులు, గేదెలు, ఆవులకు ఇంటి వద్ద లేదా కొట్టాల్లోనే స్నానాలు చేపిస్తున్నారు దీంతో ఆ మూగజీవాల దేహాలు చల్లబడి ఉష్ణోగ్రతలు తగ్గి ఆరోగ్యంగా ఉంటాయని ఈ గిరిజన రైతులు చెప్తున్నారు. అలాగే రైతులు పశు పోషకులు ఎండల వేళన మనుషులకు లాగానే బతుకుదెరువు తోడుగా ఉండే పశువుల గురించి కూడా ఆలోచించాలని సూచి స్తున్నారు. ఇదిలా వుంటే ఇంకొందరు రైతులు పిప్పల్ కోటి తదితర గ్రామాల్లో ఎండలకు పశువులను చెట్ల నీడలో సేద తీరేలా చూస్తున్నారు. ఈ దృశ్యాలు సోమవారం 'ఆంధ్ర జ్యోతి' కెమెరాకు చిక్కాయి.

ఫోటో న్యూస్







హెల్మెట్ ధరించకుండా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు

హెల్మెట్ ధారణపై నిర్లక్ష్యం

● గాల్లో కలుస్తున్న నిండు ప్రాణాలు

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం విశేషంగా కృషి చేస్తూ విస్తృత అవగాహన కల్పిస్తున్న కొందరిలో ఇప్పటికి మార్పు కానరావడం లేదు. చాలా మంది ద్విచక్ర వాహన దారులు జాతీయ రహదారిపై దూర ప్రయాణాలు చేసే సమయంలో తలకు హెల్మెట్ ధరించడం లేదు. దీంతో ప్రమాదాలు జరిగిన సందర్భంలో తీవ్ర గాయాల పాలై వారి ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఇటీవల కాలంలో అనేక ఘటనలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నా కనువిప్పు కలగడం లేదు.

● (ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్)





'బెట్టింగ్'పై.. నిఘా





- జిల్లాలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై పోలీసుల నజర్
- ఐపీఎల్ బెట్టింగ్ రాయుళ్ల పైనా ప్రత్యేక దృష్టి
- ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ
- విస్తరణ దిశగా ఇన్‌ఫార్మర్ వ్యవస్థ.. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై జిల్లాలోని పోలీసు శాఖ సీరియస్‌గా నిఘా పెడుతోంది. జిల్లాలో జరుగుతున్న బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్‌పై నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల కొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. గత కొంతకాలం నుంచి బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్‌తో యువత అప్పుల పాలవడం అలాగే ఆత్మహత్యలు, హత్యలు వంటి ఉదంతాలకు పాల్పడుతున్న సంఘటనలు పెరిగిపోతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆ దిశగా దృష్టి కేంద్రీకరించారు. ఇందులో భాగంగానే యువత బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్‌ల ఉచ్చు నుంచి బయటపడేసేందుకు ఆమె విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలకు రూప కల్పన చేశారు. ముఖ్యంగా బెట్టింగ్‌పై నిఘాను విస్తృతం చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని రంగంలోకి దించుతున్నారు. దీంతో పాటు బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్ ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ఇన్ ఫార్మర్లను సైతం నియమించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌లు ఆడుతూ నష్టపోతున్న యువత సమాచారాన్ని ఈ ఇన్‌ఫార్మర్ల ద్వారా తెలుసుకొని వారికి కౌన్సెలింగ్‌లు నిర్వహించాలని భావిస్తున్నారు. అయితే ఇన్‌ఫార్మర్ల సమాచారాన్ని అత్యంత రహస్యంగా ఉంచనున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఇన్‌ఫార్మర్లు అందించే సమాచారాన్ని సీరియస్‌గా తీసుకొని ప్రత్యేకంగా నియమించిన పోలీసు సిబ్బంది త్వరలోనే రంగంలోకి దిగనున్నారు.

● ఐపీఎల్ బెట్టింగ్‌లపైనా నజర్

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై జిల్లాలో పెద్ద ఎత్తున బెట్టింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలను సైతం జిల్లా ఎస్పీ జానకీ షర్మిల సీరియస్‌గా తీసుకుంటున్నారు. గత వారం పది రోజుల నుంచి ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై జరుగుతున్న బెట్టింగ్ వ్యవహారాన్ని ఆమె పూర్తి టెక్నాలజీతో విశ్లేషిస్తున్నారు. అయితే బెట్టింగ్‌రాయుళ్లపై ఇప్పటికే నిఘా సారించారు. గతంలో బెట్టింగ్‌కు అలవాటు పడ్డ వారందరికీ కౌన్సెలింగ్ నిర్వహించాలని భావిస్తున్నారు. అలాగే బెట్టింగ్ నిర్వాహకులకూ ఎస్పీ వార్నింగ్‌లు జారీ చేస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై ఇక నుంచి మరింత సీరియస్‌గా ఎస్పీ ఆధ్వర్యంలో కార్యాచరణ అమలు కానుంది.

● సాంకేతికతతో నిర్వహణ గుర్తింపు

అందుబాటులో ఉన్న కొత్త టెక్నాలజీని ఉపయోగించి ఎక్కువ బెట్టింగ్ జరుగుతున్న ప్రాంతాలను ఎస్పీ జానకీ షర్మిల గుర్తించారు. జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాలలోని కొన్ని ఎంపిక చేసిన వార్డులలోనే కాకుండా మరికొన్ని గ్రామాల్లో బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్‌లు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించారు. ఇలా గుర్తించిన తర్వాత ఈ ప్రాంతాలపై కొద్ది రోజుల నుంచి నిఘా సైతం కొనసాగించారు. దీంతో ఎస్పీ ఈ వార్డులు, గ్రామాల్లో ఇక విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టేందుకు నిర్ణయించారు. స్థానిక పెద్దలతో పాటు అక్కడి యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయనున్నారు. దీంతోపాటు ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై కూడా కొత్త టెక్నాలజీ ద్వారా ఇక నిరంతర నిఘా చేపట్టనున్నారు.

● సైబర్ క్రైమ్ పరిధిలోకి బెట్టింగ్ వ్యవహారం..

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌లను సైబర్ క్రైమ్ పరిధిలోకి తీసుకువచ్చే చర్యలు చేపటనున్నారు. కొంతమంది ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌ల పేరుతో పెద్ద మొత్తంలో అమాయకుల చేత పెట్టుబడులు పెట్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎస్పీ గుర్తించారు. అలాగే మరికొంత మంది ఏజెంట్లుగా కూడా వ్యవహరిస్తూ అమాయకులను బలి పశువులను చేస్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా తెలుసుకున్నారు. దీంతో బెట్టింగ్ ఆడేవారినే కాకుండా ఆడించే వారితో పాటు ఏజెంట్లపై కూడా దృష్టి సారించనున్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌పై నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. గత కొంతకాలం నుంచి బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్‌లతో యువత అప్పుల పాలవడంతో పాటు ఆత్మహత్యలు, హత్యలు లాంటి ఉదంతాలకు పాల్పడుతున్న సంఘటనలు పెరిగిపోతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆ దిశగా దృష్టి కేంద్రీకరించారు. ఇందులో భాగంగానే యువతను బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్‌ల ఉచ్చు నుంచి బయట పడేసేందుకు ఆమె ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. ముఖ్యంగా బెట్టింగ్‌పై నిఘాను మరింత పెంచేందుకు ప్రత్యేక సిబ్బందిని రంగంలోకి దించుతున్నారు. దీంతోపాటు బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్ ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ఇన్ ఫార్మర్లను సైతం నియమించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌లు ఆడుతూ నష్టపోతున్న యువత సమాచారాన్ని ఈ ఇన్‌ఫార్మర్ల ద్వారా తెలుసుకొని వారికి కౌన్సెలింగ్‌లు నిర్వహించాలని భావిస్తున్నారు. అయితే ఇన్‌ఫార్మర్ల సమాచారాన్ని అత్యంత రహస్యంగా ఉంచనున్నారు. ఎవరికి అనుమానం రాకుండా ఇన్‌ఫార్మర్లు అందించే సమాచారాన్ని సీరియస్‌గా తీసుకొని జిల్లాలో ప్రత్యేకంగా నియమించిన పోలీసు సిబ్బంది వీలైనంత త్వరలోనే రంగంలోకి దిగనున్నారు.

ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



భైంసాలో నివాళులు అర్పిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే

నిర్మల్ కల్చరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేశారు. ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానపరిచిందన్నారు. అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్, దళిత మోర్చా అధ్యక్షుడు సాగర్, రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు, సుంకరి సాయి, నాయకులు పాల్గొన్నారు.

భైంసా : భైంసా డివిజన్ పరిధిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భైంసా బస్టాండ్ ఎదుట గల బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ , మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్‌రావ్ పాటిల్, ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐ గోపినాథ్‌లతో పాటు వివిధ రాజకీయ పార్టీల, దళిత సంఘాల ప్రతినిధులు, ఉత్సవ సమితి శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రాజ్యాంగం గొప్పది...

● మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్‌రూరల్ : బీఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పతనాన్ని సంతరించుకుందని తెలిపారు. సోమవారం మండలంలోని వెంగ్వాపేట్ గ్రామ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయ్, సాధ సుదర్శన్ మాజీ ఎంపీపీ, రమేష్ మాజీ సర్పంచ్, పతాని భూమేష్ మాజీ వైస్ ఎంపీపీ, పాకాల రాంచందర్, వినయ్, గంగాధర్, తదితరులు ఉన్నారు.

దిలావర్‌పూర్ : నేటి యువత భారత రత్న డా. బీఆర్. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం సిర్గాపూర్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యం చంద్రకాంత్, డేవిడ్, పలువురు దళిత నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి



యాదవసంఘ భవనానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంగ్వాపేట్ గ్రామంలో సోమవారం గంగామాత ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు కుంభ హారతితో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి...

మండలంలోని వెంగ్వాపేట్ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు జమాల్, నాగభూషణ్, గంగయ్య, నారాయణ, శ్రీనివాస్, ఆశోక్‌తో పాటు జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : మండలం లోని నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామం లో యాదవ సంఘ భవనానికి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. రూ.5 లక్షల నిధులతో ఈ భవన నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య, వేడుకల మండల కన్వీనర్ అడ్వాలరమేష్, నాయకులు అయిండ్ల శ్రీధర్ రెడ్డి, కొరు కొప్పుల వేణుగౌడ్, జీవన్ రెడ్డి, తదితరులున్నారు.

సారంగాపూర్ : నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి చేయడానికి కృషి చేస్తానని బీజేఎల్పీ నేత ఏలేటీ మహేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అనేక హామీలు అమలయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిర్మల్ నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని సోమవారం అన్నారు. మారుమూల గిరిజన గూడాలు, తండాలకు రవాణా సౌకర్యాలు, పంట పొలాలకు నీరు అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాల్వ నరేష్, కార్యకర్తలు నాయకులున్నారు.

'ప్రతిఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి'

కుభీర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుభీర్‌లోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్‌వాడీ టీచర్ గోరేకర్ సత్యశీల తెలిపారు. అంగన్‌వాడీ పరిధిలోని గర్భిణీలు, బాలింతలకు తన ఇండ్లలో ఉన్నటువంటి చిరుధాన్యాలతో చేసినటువంటి వంటకాలను తెచ్చి ప్రదర్శించడం జరిగిందని, ఎవరయితే ఎక్కువ శ్రద్ధ చూపించి మంచి చిరుధాన్యాలను చేసినటువంటి వారికి బహుమతులు అందజజేశారు. ప్రతి ఒక్కరూ ఆహార అలవాట్లను చేసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో గంగామణి, విజయ, దీక్ష, ప్రతిభ, సంగీత, పంచపూల, సోనీ, మీనా, తదితరులున్నారు.



గోడప్రతులను అతికిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి

కాంగ్రెస్ మోసపూరిత పాలనను ఎండగట్టాలి

● బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్

ఖానాపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోత) : కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలనను ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్యాజాన్సన్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించనున్న ఆ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను సోమ వారం ఖానాపూర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పుట్టిన టీఆర్ఎస్ పార్టీ ఆ లక్ష్యాన్ని సాధించి బీఆర్ఎస్‌గా ఈ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిందన్నారు. తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అయినా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రజలు తమ సొంత ఇంటి పండగలా భావిస్తారన్నారు. కార్యక్రమాల్లో మున్సి పల్ మాజీ వైస్‌చైర్మన్ అబ్దుల్ ఖలీల్, పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజ గంగన్న, పట్టణ అధ్యక్షులు గౌరీకర్ రాజు, డీఆర్బీఎస్ జిల్లా మాజీ డైరెక్టర్ కొక్కుల ప్రదీప్, మాజీ సర్పంచ్ మహేందర్, జిల్లా నాయకులు పుప్పాల గజేందర్, తోట సుమిత్, సోయాబ్, ప్రశాంత్ రెడ్డి, కొక్కుల శేఖర్, నల్ల చంద్రహాస్ గాజుల అజయ్, వంశీ, వహాబ్, తదితరులున్నారు.

రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ఖానాపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్‌లో ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హనుమాన్లు(45) సోమవారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపిన కథనం ప్రకారం... ఆదివారం రాత్రి ఓ ద్విచక్రవాహనం అత్యంత వేగంగా కారును ఢీకొట్టి ఆటోపై పడడంతో జరిగిన ప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఖానాపూర్‌లో ప్రథమచికిత్స అందించి ఆదివారం రాత్రి నిర్మల్ తరలించారు. కాగా నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో నేరడిగొండ మండలం వాగ్దారికి చెందిన హనుమాన్లు(45) అనే వ్యక్తి సోమవారం ఉదయం మృతి చెందాడు. జగిత్యాలకు చెందిన హనుమాన్లు గత కొన్నాళ్లుగా నేరడిగొండ మండల వాగ్దారిలో నివాసముంటున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండాపూర్‌లో గల సెయింట్ థామస్ పాఠశాలలో సోమవారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్‌డే నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సిబేస్టియన్ అబ్రహం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలు నేర్పుతూ, ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు



అగ్నిప్రమాదాల నివారణ పోస్టర్లను విడుదల చేస్తున్న ఫైర్‌అధికారులు

ఖానాపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఫైర్‌స్టేషన్‌లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఖానాపూర్ ఫైర్‌స్టేషన్ ఇన్‌చార్జి జావేద్ అలీ మాట్లాడుతూ.. 1944 ఏప్రిల్ 14 ముంబాయి విక్టోరియా డాగ్‌యార్డ్‌లో ఓ నౌకకు జరిగిన అగ్నిప్రమాదంలో విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి ఏడాది ఏప్రిల్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అగ్నిమాపక వారోత్సవాల్లో అగ్ని ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా జనసంచార ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి అవగాహన కల్పిస్తామన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలు వ్యాప్తి చెందకుండా ఉపయోగించే సామాగ్రిని ప్రదర్శించారు. అనంతరం అమరులైన అగ్నిమాపక సిబ్బందికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాద నివారణ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఖదీర్ ఖాన్, మహేందర్, అనిల్, వెంకటేష్, సాయిచరణ్, శ్రీకాంత్, కృష్ణ, తదితరులున్నారు.

లింబా(కే)లో మొక్కజొన్న పంట దగ్ధం



కాలిపోయిన మొక్కజొన్న కంకులను చూపిస్తున్న రైతు

కుంటాల, ఏప్రిల్, 14 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని లింబా (కే) గ్రామానికి చెందిన ముకుంద గంగాధర్ పటేల్ రైతుకు చెందిన రెండున్నర ఎకరాలలో మొక్కజొన్న పంట దగ్ధమైంది. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరగడంతో పరిస్థితి గమనించి రైతులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన రైతులు అధిక సంఖ్యలో వచ్చి మంటలు ఆర్పివేశారు. దీంతో పెద్దప్రమాదం తప్పింది. ప్రమాదంలో రెండున్నర ఎకరాల పంట దగ్ధమైంది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నారు.

భూ భారతితో రైతు భూములకు భద్రత



భూ భారతి పోర్టల్‌ను వీక్షిస్తున్న భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్

కుంటాల, ఏప్రిల్, 14 : (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి పథకంతో రైతు పథకంతో రైతు భూమికి పటిష్టమైన భద్రత ఏర్పడనుందని భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ అన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత మంత్రులతో కలిసి భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించగా కుంటాల రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ధరణిపోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు సంబంధించిన భూములకు పలురకాల సమస్యలు ఏర్పడేవని అందుకే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నూతనంగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించారన్నారు. భూ భారతి పోర్టల్ కోసం కొద్ది రోజుల నుంచి అధికారులతో అన్ని రకాలుగా పరిశీలించి ఈ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పోర్టల్‌ను త్వరలోనే తెలంగాణ రాష్ట్రమంతటా ప్రవేశపెట్టామని, అప్పటి నుంచి రైతులకు ఎలాంటి భూ సమస్యలుండవని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జుట్టు అశోక్, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, నాయకులు లింగరావు, ఏడీఏ వీణ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆలయాల్లో చోరీకి పాల్పడిన దొంగల అరెస్ట్

● బంగారం, వెండి ఆభరణాలు సహా నగదు రికవరీ

● వివరాలు వెల్లడించిన సీఐ అజయ్ కుమార్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ

ఖానాపూర్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల ఖానాపూర్ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంతో పాటు మండలంలోని తర్లపాడ్ గ్రామంలో గల అగ్గిమల్లన్న స్వామి ఆలయాల్లో జరిగిన చోరీ కేసును నాలుగురోజుల్లో ఖానాపూర్ పోలీసులు ఛేదించారు. వివరాల్లోకి వెళ్తే ఖానాపూర్ సీఐ అజయ్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం... వరంగల్ జిల్లా కడివికొండ గ్రామానికి చెందిన మనుపటి రాజు, పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని చందపల్లి పెద్దమ్మనగర్ (తెనుగువాడ)కు చెందిన బొడ్ల రాజశేఖర్ అనే ఇద్దరు నిందితులు కొంతకాలంగా మద్యానికి బానిసయ్యారు. వీరికి తాగేందుకు డబ్బులు కరువైన ప్రతిసారి చోరీలకు పాల్పడడం, ఆ డబ్బులతో జల్సాలు చేయడం అలవాటుగా మార్చుకున్నారు. కొద్దిరోజుల క్రితం పెద్దపెల్లి, ధర్మారం పోలీస్‌స్టేషన్ పరిధిలో సైతం వరుస చోరీలకు పాల్పడి అరెస్ట్ అయ్యారు. కాగా ఇటీవల మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో, మండలంలోని తర్లపాడ్ గ్రామంలో గల అగ్గిమల్లన్న స్వామి ఆలయంలో ఈ ఇరువురు చోరీలకు పాల్పడ్డారు. ఆయా ఆలయాల ఆలయ కమిటీ అధ్యక్షులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టగా ఇరువురు దొంగలు చోరీకి పాల్పడినట్లు తెలిసిందని సీఐ అజయ్ పేర్కొన్నారు. నిందితుల కోసం గాలించగా పెద్దపల్లిలోని మనుపటి రాజు ఇంటి వద్ద సోమవారం నిందితులిద్దరిని పట్టుకున్నట్లు సీఐ వెల్లడించారు. నిందితుల వద్ద 50 తులాల వెండి, నాలుగు గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 9 వేల నగదు, టీవీఎస్ ఎక్సల్ మోటార్‌సైకిల్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఆలయాల్లో చోరీచేసిన సొమ్ము రూ.25,500 కాగా దొంగల నుంచి రికవరీ చేసిన సొత్తు విలువ రూ. 91,500 ఉంటుందని సీఐ పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్‌లున్నారు.

గంగామాత ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన

నిర్మల్ రూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెంగ్వాపేట్ గ్రామంలో గంగామాత ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం సోమవారం నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షుడు గాడినాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆచార్యకల్యాణ్ ఆధ్వర్యంలో గంగామాత విగ్రహ ప్రతిష్ఠాపన, చండీయాగం, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పోశెట్టి, కార్యదర్శి వేముల రాజేశ్వర్, లక్ష్మణ్, భక్తులు పాల్గొన్నారు.